క్లుప్తంగా

మహేశ్వరిని అభినందించిన సీపీ



మహేశ్వరిని అభినందిస్తున్న సీపీ గౌస్ ఆలం

కరీంనగర్‌క్రైం: ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్‌–1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికైన మానకొండూర్‌కు చెందిన మోదుంపల్లి మహేశ్వరిని బుధవారం సీపీ గౌస్ ఆలం అభినందించారు. శాలువాతో సత్కరించి ఆమె అంకిత భావం, కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఉన్నతమైన పోలీసు అధికారిగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేసుకోవాలని ఆకాంక్షించారు. మహేశ్వరీ వెంట తల్లి శంకరమ్మ, శేఖర్, శివలింగం, శ్రీనివాస్, రాజేందర్ ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్‌రూరల్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్, మల్లేశ్, వారి యజమానులపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

కవితను కలిసిన హరిప్రసాద్



పుష్పగుచ్ఛం అందజేస్తున్న హరిప్రసాద్

కరీంనగర్: విదేశాల్లో బతుకమ్మ సంబరాలు ముగించుకుని తెలంగాణకు తిరిగి వచ్చిన జాగృతి అధ్యక్షురాలు కవితను బుధవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో జాగృతి నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగను దేశ విదేశాల్లో జరుపుకునేలా కవితక్క ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు.

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న అజీమ్

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలోని 45వ డివిజన్‌లో దుర్గామాత నిర్వాహకులకు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ విరాళం అందించారు. బుధవారం దుర్గామాత నిర్వాహకులకు రూ.5 వేల నగదు అందచేశారు. మతం వేరైనా అందరి హృదయాలు ఒక్కటేనని, దేశంలో మతసామరస్యం వెల్లివిరుస్తుందని ఈ సందర్భంగా అజీమ్ అన్నారు. దుర్గామాత మండప నిర్వహణకు విరాళం ఇచ్చిన అజీమ్‌ను స్థానికులు అభినందించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కిమ్‌ఫహద్, నాయకులు తొర్రి అరవింద్, బుర్ర రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదానం చేస్తున్న దాతలు

కరీంనగర్‌టౌన్: జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వచ్ఛంద రక్తదాతలు దాదాపు 30 మందికి పైగా రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఆపదలో వస్తున్న రోగులకు మేమున్నామంటూ రక్తదానం చేసిన దాతలు, క్యాంప్ ఆర్గనైజర్లను సూపరింటెండెంట్ వీరారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకు మెడికల్ ఆఫీసర్ ఉషాఖండల్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



ఆమనిని సన్మానిస్తున్న గ్రామస్తులు

రామడుగు: గ్రూప్‌–2లో 765వ ర్యాంకు సాధించి ఎంపీవో ఉద్యోగానికి ఎంపికైన బందారపు ఆమని, ఆమె తల్లిదండ్రులను బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దర్శన్‌రావు, నాయకులు జూపాక మునీందర్, కట్ల రవీందర్, లక్ష్మీకాంతారెడ్డి, మన్నె కిషన్‌చందర్, మేకల రాజు, బుర్ర పవన్, వినయ్, భూమయ్య, గోపాల్, కరుణాకర్ పాల్గొన్నారు.





కొత్తపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఘనంగా సద్దుల బతుకమ్మ

కొత్తపల్లి: కొత్తపల్లి పట్టణంలో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో ఆనందంగా గడిపిన మహిళలు.. మళ్లీ రావమ్మా.. బతుకమ్మ అంటూ చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం ఒకరినొకరు పిండి వంటలను వాయినాలు ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్తపల్లిలోని సంఘం చౌరస్తా, కొత్తవాడ, రెడ్డిరాంపల్లి, కుర్మవాడతో పాటు గాంధీ విగ్రహం తదితర ప్రదేశాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాపూజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణగౌడ్, మాజీ ఎంపీపీ వాసాల రమేశ్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా, మండలంలోని బావుపేట, ఖాజీపూర్‌లో 7వ రోజు బతుకమ్మ వేడుకలు జరుపుకోగా, మల్కాపూర్, చింతకుంట, కమాన్‌పూర్, బద్దిపల్లి, నాగులమల్యాల, ఎలగందుల గ్రామాల్లో 9వ రోజు, కొత్తపల్లి పట్టణంలో 10వ రోజు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.





బాపూజీ యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల్లో మహిళలు



విజయదశమికి ఏర్పాట్లు

కరీంనగర్‌కల్చరల్: జిల్లాలో గురువారం నిర్వహించే దసరా పండుగకు గిద్దెపెరుమాండ్ల ఆలయం, మహాశక్తి, తదితర ఆలయాల్లో శమీపూజ కోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏటా గిద్దెపెరుమాండ్ల ఆలయంలో వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఈసందర్భంగా ఆలయంలో క్యూలైన్లు, తదితర ఏర్పాట్లు చేశారు. ఉదయం 6 గంటలకు వాహనపూజ, 11.30 గంటలకు గణపతి పూజ, 11.50 గంటలకు శమీపూజ, రాత్రి 8 గంటలకు రామ్‌లీల కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



గిద్దె పెరుమాండ్ల ఆలయంలో ఏర్పాట్లు

స్థానిక పోరులో అన్ని స్థానాలు గెలవాలి

హుజూరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను గెలుచుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సన్నబియ్యం, రుణమాఫీ ప్రజా ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీజేపీ, బీఆర్‌ఎస్ బీసీ డిక్లరేషన్ పట్ల ద్వంద్వ వైఖరి బయటపడుతుందని, బయటికి మద్దతు ప్రకటిస్తూనే లోపయికారి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని, బీజేపీ రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్న బిల్లు గురించి మాట్లాడి ఎందుకు ఆమోదించడంలేదని ప్రశ్నించారు. పదేళ్లు పాలించిన బీఆర్‌ఎస్ రిజర్వేషన్ పెంచలేదన్నారు. ఎమ్మెల్యేగా హుజూరాబాద్‌కి కౌశిక్ రెడ్డి చేసింది శూన్యమన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని మండలం ఉప్పలపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు బుధారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలోని మసీదులు, కబ్రస్తాన్‌లకు నిధులు మంజూరు చేయించినందుకు మైనార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యులు, సిబ్బంది

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని ప్రతిమ కళాశాల జనరల్ సర్జరీ విభాగంలో బుధవారం వరల్డ్ బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ అరుణ కటారి మాట్లాడుతూ, బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా క్లినికల్ ఎగ్జామినేషన్, మమ్మోగ్రాఫీకి సంబంధించిన పరీక్షలు ఈ నెల మొత్తం ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. మహిళలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఐఎంఏ ప్రెసిడెంట్ ఆకుల శైలజ, డాక్టర్ నీలిమ, జోనికోలజి అసోసియేషన్ సెక్రెటరీ డాక్టర్ ఎస్ఎల్ శ్రావంతి, సర్జరీ రిజిస్ట్రార్ డాక్టర్ గీతారెడ్డి, వైద్యులు సుధీర్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఐక్యత.. సంఘానికి ప్రతీక



సంఘ నేతలను సన్మానిస్తున్న జగదీశ్వర్

కరీంనగర్ అర్బన్: ఉద్యోగుల ఐక్యతే సంఘానికి ఆయుధమని, సంఘటిత పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని టీఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ అన్నారు. బుధవారం నగరంలోని సంఘ భవనంలో ముందస్తు దసరా సంబరాలు నిర్వహించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన రాజేశ్వర్‌రావును సన్మానించగా సంఘం జిల్లా నేత కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. అలాగే వ్యవసాయ శాఖలో పదోన్నతి పొందిన వారికి సన్మానం చేశారు. టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్యాలయాల్లో దుర్గాపూజ

కరీంనగర్: దసరా పండుగను పురస్కరించుకొని ఆర్టీసీ కరీంనగర్‌జోన్, రీజియన్ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో బుధవారం దుర్గా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్ జోనల్ వర్క్‌షాప్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ పూజలు చేశారు. బస్‌స్టేషన్ ఆవరణలోని రీజనల్ మేనేజర్ కార్యాలయ సముదాయంలో డిప్యూటి రీజనల్ మేనేజర్లు(ఆపరేషన్స్, మెకానికల్), అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్ కార్యాలయాలు, రీజనల్ మేనేజర్ పేషీలో రీజనల్ మేనేజర్ బి.రాజు పూజలు చేశారు.



పూజలు చేస్తున్న రీజనల్ మేనేజర్ రాజు

కొత్త జయపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్: మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలు, పట్టణాలలో జయపాల్‌రెడ్డి మిత్ర మండలి సభ్యులు, అభిమానులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో గల మైత్రి టవర్‌లో జయపాల్‌రెడ్డి మైత్రి చానల్ ఎండీ బొల్లినేని సుజన్‌రావు, మిత్ర మండలి సభ్యులు దువ్వంతుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. గంగాధర మండలం మంగపేట, మధురానగర్, గట్టుబుత్కూర్, రామడుగు మండలం గోపాల్‌రావుపేట, రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం హనుమాన్ ఆలయం, జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లిలో అభిమానులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.



కేక్‌కట్ చేస్తున్న అభిమానులు



నగరంలోని ఓ వైన్స్ ఎదుట బారులుదీరిన జనం

జనం 'బారులు'!

అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా మద్యంషాపులు బంద్. అయితే అదే రోజు అంటే గురువారం దసరా పండుగ ఉండడంతో బుధవారం జనాలు మద్యం కోసం దుకాణాల ఎదుట క్యూ కట్టారు. రాత్రి వరకు వేచిఉన్నారు. కాగా... కొన్ని దుకాణాల్లో మద్యం అయిపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

– సాక్షిఫొటోగ్రాఫర్, కరీంనగర్

బంగారి స్వామికి ఇండో–యూకే గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డు

కరీంనగర్‌టౌన్: రెనే వైద్య సంస్థల అధినేత డాక్టర్ బంగారి స్వామి ఆసియా టుడే సంస్థ ప్రతిష్టాత్మక ఇండో–యూకే గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డు 2025 బుధవారం లండన్ పార్లమెంట్‌లో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. ఏటా సంస్థ ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగంలో అత్యున్నత సేవలు అందించిన వారిని ఎంపిక చేసి అవార్డును ప్రదానం చేస్తుంది. ఈ సందర్భంగా స్వామి మాట్లాడారు. అవార్డుతో బాధ్యత పెరిగిందని వైద్యం అంటే వృత్తి మాత్రమే కాదు ఒక సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రతి సంవత్సరం పది మందికి ఉచితంగా కీలు మార్పిడి ఆపరేషన్లు చేస్తున్నామని, ఆధునిక వైద్య సేవలకోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాబోయే రోజుల్లో వైద్య రంగంలో వచ్చే విప్లవాత్మక మార్పులను రెనే హాస్పిటల్‌కు తీసుకువస్తామని తెలిపారు.



అవార్డు అందుకుంటున్న డాక్టర్ బంగారి స్వామి





మహిషాసురమర్దినిగా అమ్మవారు

అన్నపూర్ణ అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు

దేవీనవరాత్రోత్సవాల్లో భాగంగా కరీంనగర్ మహాశక్తి ఆలయంలో బుధవారం అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన రుద్రసహిత చండీయాగంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పాల్గొన్నారు. మహిషాసురుడి దిష్టి బొమ్మను దహనం చేశారు. ధర్మరక్షణ కోసం చెడుపై మంచి సాధించిన విజయమే దసరా పండుగ అని.. అధర్మానికి, అక్రమాలకు, అరాచకాలపై అంతిమ విజయం ధర్మానిదేనని కేంద్రమంత్రి పేర్కొన్నారు. నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణశర్మ ప్రత్యేక పూజలు చేశారు.

– కరీంనగర్ కల్చరల్/విద్యానగర్



మహిషాసురుని దిష్టిబొమ్మ దహనం

కమిషనరేట్‌లో ఆయుధ పూజ

కరీంనగర్‌క్రైం: కరీంనగర్ కమిషనరేట్‌లో బుధవారం సీపీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు వాడుతున్న ఆయుధాలకు, వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రజలందరూ దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీ విజయ్‌కుమార్, ఆర్ఐలు రజినీకాంత్, జానీమియా, శ్రీధర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, సీఐలు శ్రీనివాస్, రాంచందర్‌రావు, సృజన్‌రెడ్డి, బిల్ల కోటేశ్వర్, సరిలాల్ పాల్గొన్నారు.



ఆయుధ పూజలో పాల్గొన్న సీపీ గౌస్ ఆలం, పోలీస్ అధికారులు

పట్టణ ఆరోగ్య కేంద్రం తనిఖీ



హాజరు రిజిస్టర్ పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

కరీంనగర్‌టౌన్: సప్తగిరికాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ బుధవారం తనిఖీ చేశారు. హాజరు పట్టిక, అవుట్ పేషెంట్ రిజిస్టర్, ఇతర రికార్డులను పరిశీలించారు. ఎన్‌సీడీ రిజిస్టర్‌లలో అధిక రక్త పోటు, షుగర్ వ్యాధికి సంబంధించి పేషంట్లకు ప్రభుత్వము ఉచితంగా సరఫరా చేస్తున్న మందుల వివరాల రికార్డులను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన వ్యాక్సిన్‌లను నిల్వ ఉంచే ఐఎల్ఆర్‌ను పరిశీలించి దాని ఉష్ణోగ్రతల నమోదు రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిశుభ్రతను పరిశీలించి అన్ని వేళల శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ జరిగిన మహిళలను రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. డాక్టర్ సన జవేరియా, డాక్టర్ సాఫీర్ హుస్సేన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్
REAL ESTATE
LAND FOR SALE
■ భూములు & ప్లాట్లు కొనబడును@ మహేశ్వరం, మన్‌సాన్‌పల్లి,నాగారం,దూబచర్ల, అమీర్‌పేట్, కొత్తూర్, కందుకూర్, పులిమామిడి,తుక్కుగూడ, శ్రీశైలంహైవే.9966521191 [SCA25008607]
www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classifieds, Advertisements Contact:
9951602933
9951602824

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా:
9951602934, 9951602933, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కరీంనగర్ : శ్రవణ్, ACO - 9948820305
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రాములు - 9160083195
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899